తెలుగు దినపత్రిక

ప్రభాత jayabheridaily.com

# జయభేరి

ప్రజల పక్షాన అక్షర యజ్ఞం

jayabherinews

22-05-2024
బుధవారం
మల్కాజిగిరి

సంపుటి : 01 | సంచిక : 273 | పేజీలు : 8 | వెల : 4



జయభేరి దినపత్రిక జయభేరి చానల్లో నికార్సైన జర్నలిస్టులుగా నిలబడాలనుకుంటున్నారా..

ఆసక్తి కలిగిన యువతీ యువకులకు అవకాశం

అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత

jayabherinews@gmail.com
jayabheridaily.com
+91 9391 544 889




## ఎంఎం కీరవాణి.. అందెశ్రీతో రేవంత్ భేటీ

▸▸ త్వరలో సరికొత్తగా 'జయజయహే తెలంగాణ'

**హైదరాబాద్, మే 21:**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రముఖ సంగీత దర్శకుడు ఎంఎం కీరవాణి, ప్రజా గేయ రచయిత అందెశ్రీతో సమావేశం అయ్యారు. తెలంగాణ రాష్ట్రీయ గీతం అయిన 'జయ జయహే తెలంగాణ..' పాటను మరింత ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు గానూ సీఎం రేవంత్ వీరితో భేటీ అయ్యారు. త్వరలో వీరి ఆధ్వర్యంలో మరింత నూతనంగా జయజయ హే పాట రూపుదిద్దుకోబోతోందని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి.ప్రజాకవి, ప్రకృతి కవిగా డాక్టర్ అందెశ్రీకి పేరు ఉంది. ఇప్పటికే ఉన్న 'జయజయహే తెలంగాణ జననీ జయకేతనం' అనే పాటను అందెశ్రీ రచించారు. ఈ పాట చాలా పాపులర్ అయింది. తెలంగాణ ప్రజలు ఇప్పటికీ విద్యాసంస్థల్లో, ఇతర ప్రభుత్వ, ప్రభుత్వేతర కార్యక్రమాలలో తెలంగాణ జాతి గీతంగా, ప్రార్థనా గీతంగా కూడా ఈ పాటను పాడుకుంటారు. తెలంగాణలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొలువుదీరాక ఈ పాటను తెలంగాణ రాష్ట్ర గీతంగా ప్రకటించిన సంగతి తెలిసిందే.






## ఏసీపీపై ఏసీబీ

**✍ జయభేరి, హైదరాబాద్, మే 21:**

సీఎస్ ఏసీపీ ఉమామహేశ్వరరావు ఇంట్లో అవినీతి నిరోధక శాఖ అధికారులు తనిఖీలు చేపట్టారు. అశోక్‌నగర్‌లోని ఆయన ఇంటితో పాటు ఏకకాలంలో 10 చోట్ల దాడులు నిర్వహించారు. హైదరాబాద్‌లో 6 చోట్ల, ఇతర ప్రాంతాల్లో 4 చోట్ల దాడులు చేశారు. ఉదయం 5 గంటల నుంచి ఈ సోదాలు కొనసాగుతున్నాయి. ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నారన్న ఆరోపణల నేపథ్యంలో ఏసీబీ అధికారులు తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా పలు కీలక డాక్యుమెంట్లు స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం.ఆయన బంధువులు, స్నేహితుల ఇళ్లలోనూ ఏసీబీ ఏకకాలంలో దాడులు చేసింది. ఆయనకు ఉన్న స్థిర, చర ఆస్తులు, అప్పులు వివరాలను ఏసీబీ అధికారులు సేకరిస్తున్నారు. అలాగే సర్వీసు రికార్డు, ఆర్థిక లావాదేవీలను తనిఖీ చేస్తున్నారు. ప్రస్తుతం ఉమామహేశ్వరరావు సాహితీ ఇన్‌ఫ్రా కేసుల విచారణ అధికారిగా ఉన్నారు. గతంలో ఆయన ఇబ్రహీంపట్నం

...మిగతాది 2 లో



## ప్రజల వాహనదారుల రక్షణే ప్రధాన ధ్యేయం

▸▸ ఫైన్లు వేయడం జరిమానా విధించడం మా అభిమతంకాదు

▸▸ పోలీస్ కమిషనర్ డాక్టర్. బి. అనురాధ

**✍ జయభేరి, సిద్దిపేట:**

మైనర్ డ్రైవింగ్ చేసిన వ్యక్తులపై 509 కేసులు, నమోదు చేయడం జరిగింది. నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడిపే వారిపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేయడం జరుగుతుంది. నిబంధనలకు విరుద్ధంగా వాహనాలకు సైరన్ లు అమర్చితే చర్యలు తప్పవు. జిల్లాలో ట్రిబుల్ రైడింగ్ , మైనర్ డ్రైవింగ్, డబుల్ సైలెన్సర్ల పై స్పెషల్ డ్రైవ్, పట్టుబడితే చర్యలు తప్పవు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ జిల్లాలో మైనర్ డ్రైవింగ్, ట్రిబుల్ డ్రైవింగ్, నిబంధనలకు విరుద్ధంగా పోలీస్ సైరన్ లు,అధిక శబ్దాలు వచ్చేలా వాహనాలకు సైలెన్సర్లు బిగించే వాహనాలపై ప్రత్యేక శ్రద్ధ ఉంచి స్పెషల్ డ్రైవ్ లు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. గత కొన్ని రోజుల వ్యవధిలో జిల్లాలో నిబంధనలకు విరుద్ధంగా వాహనాలకు సైరన్లు బిగించిన 30 వాహనలపై కేసులు నమోదు చేసి వాహనాలు సీజ్ చేయడం జరిగిందని, ట్రిబుల్ రైడింగ్ చేసే వారిపై 305, మందికి జరిమానా విధించి కౌన్సెలింగ్ నిర్వహించడం జరిగింది. మైనర్ డ్రైవింగ్ చేసే వారిపై 509 కేసులు నమోదు, నమోదు చేసి తల్లిదండ్రులను పిలిపించి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. పిల్లలను రక్షించుకోవలసిన బాధ్యత తల్లిదండ్రులపై కూడా ఉంటుందని తల్లిదండ్రులు గమనించాలి. పిల్లలు ఏది అడిగితే అది కొనివ్వవద్దని ముఖ్యంగా వాహనాల విషయంలో జాగ్రత్త వహించాలని సూచించారు. సరదాకు

...మిగతాది 2 లో

## వారణాసిలో వార్ వన్ సైడే



బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్..

వారణాసిలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న బండి

కాశీలోని తెలుగు ప్రజలు నివసించే ప్రాంతాల్లో సంజయ్ ప్రచారం

పోలింగ్ శాతం పెంచి మోడీకి అత్యధిక మెజారిటీ ఇవ్వాలని బండి అభ్యర్థన

**✍ జయభేరి, హైదరాబాద్ :**

జూన్ 1న, జరిగే 7వ దశ ఎన్నికల్లో వారణాసిలో వార్ వన్ సైడే ఉందని బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ అన్నారు. పోల్ అయ్యే ఓట్లలో అత్యధిక శాతం శాతం మోడీకే పడటం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నియోజకవర్గమైన వారణాసిలో తెలుగువారు అత్యధికంగా నివసించే పాండే హవేలీ, సోనార్ పుర తదితర ప్రాంతాల్లో బండి సంజయ్ డోర్ టు డోర్ ప్రచారం చేశారు. పలు తెలుగు సంఘాల ప్రతినిధులతో సంజయ్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా సంజయ్ మాట్లాడుతూ వారణాసిలో ఉన్న ప్రతి ఒక్కరూ మోడీ అభిమానులేనని, వారంతా కచ్చితంగా కమలం గుర్తుకే ఓటు వేస్తారని ధీమా వ్యక్తం చేశారు. అయితే పోలింగ్ శాతం పెరిగేలా చూడాల్సిన అవసరం ఉందని తెలుగు సంఘాల ప్రతినిధులను కోరారు. మోడీకి భారతదేశంలోనే అత్యధిక మెజారిటీ రావాలంటే అత్యధిక పోలింగ్ నమోదు కావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

సోనార్ పుర లో మహిళా బృందంతో బండి సంజయ్ భేటీ సందర్భంగా కాశీలోని ప్రతి ఒక్క మహిళ మోడీకే ఓటు వేస్తారని బృందంలోని మహిళలు సంజయ్ కు వివరించారు. అదే ధీమాతో

...మిగతాది 2 లో

## కాంగ్రెస్ v/s బీఆర్ఎస్ పంచాయితీ పెద్దగా రేవంత్

మాజీ మంత్రి మల్లారెడ్డి.. కాంగ్రెస్ ఎమ్మెల్యే అడ్లూరి మధ్య భూపంచాది సంచనంగా మారింది. మల్లారెడ్డి ఆయన అల్లుడు రాజశేఖర్ రెడ్డి.. అడ్లూరి అనుచరులు సుచిత్రలోని సర్వేనెంబర్ 82కు సంబంధించిన భూమిలో ఘర్షణకు దిగడం రాజకీయంగా హాట్ టాపిక్ అయింది.



**✍ జయభేరి, హైదరాబాద్, మే 21 :**

ఈ భూమి తమదంటే తమదని రెండు వర్గాలు మీడియా వేదికగా ప్రెస్ మీట్ లు పెట్టి రచ్చ రచ్చ చేసేశాయ్. ఈ భూమిని తాను 2015 లోనే కొనుగోలు చేసి కబ్జాలో ఉన్నట్లు మల్లారెడ్డి చెబుతుండగా.. అడ్లూరు మాత్రం తాను మరి కొంతమంది పార్ట్నర్స్ తో కలిసి కొనుగోలు చేసిన ఈ ల్యాండ్ ను మల్లారెడ్డి హైకోర్టు ఆదేశాలను ధిక్కరించి కబ్జా పెట్టేశారని ఆరోపించారు. మరోవైపు మల్లారెడ్డి మాత్రం ఈ భూమి తనది కాదని నిరూపిస్తే..తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని సవాల్ కూడా విసిరారు.అయితే అడ్లూరి అధికార పార్టీ ఎమ్మెల్యే కావడం..మాజీ మంత్రి మల్లారెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అపాయింట్మెంట్ కోరడంతో ఈ వ్యవహారం మరింత ఆసక్తికరంగా మారింది. మల్లారెడ్డికి సోమవారం సీఎం రేవంత్ అపాయింట్మెంట్ ఇచ్చారు. దీంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి సుచిత్రలోని తన రెండు ఎకరాల వివాదాస్పద ల్యాండ్ గురించి వివరంగా తెలియజేశారు. ఇందుకోసం ఆయన ల్యాండ్ కు సంబంధించిన అన్ని రకాల పేపర్లను సీఎం వద్దకు తీసుకెళ్లి చూపించాలని చూస్తున్నారు. ఇక మల్లారెడ్డిని ముఖ్యమంత్రిని


...మిగతాది 2 లో



## డీజీపీ రవిగుప్తా ఫొటో పెట్టి కేటుగాళ్లు మోసాలు

**✍ జయభేరి, హైదరాబాద్ మే 21 :**

తెలంగాణ డీజీపీ ఫొటోతో కేటుగాళ్లు సైబర్ నేరాలకు పాల్పడుతున్నారు. వాట్సప్ డీపీగా డీజీపీ రవిగుప్తా ఫొటో పెట్టి మోసాలు చేస్తున్నారు. ఈ క్రమంలో ఓ వ్యాపారవేత్తకు, ఆయన కుమార్తెకు వాట్సప్ కాల్స్ చేసి బెదిరింపులకు పాల్పడ్డారు. డ్రగ్స్ కేసులో అరెస్టు చేస్తామని తెలిపారు. కేసు నుంచి తప్పించుకునేందుకు రూ. 50 వేలు డిమాండ్ చేశారు. దీంతో అనుమానం వచ్చిన వ్యాపారవేత్త సీపీఎస్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై దర్యాప్తు చేపట్టిన పోలీసులు పాకిస్తాన్ కోడ్ +92తో వాట్సప్ కాల్ వచ్చినట్లు గుర్తించారు.



## భార్యను కడతేర్చిన భర్త

**✍ జయభేరి, ఉప్పల్ :**

ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బ్యాంకు కాలనీలో దారుణం జరిగింది. భర్త రమేష్ అనుమానంతో భార్య కమల(29)ను గొంతు నులిమి హత్య చేసాడు. భార్యను హత్య చేసిన తరువాత పోలీస్ స్టేషన్ లో లొంగిపోయాడు. సోమ వారం అర్ధరాత్రి ఘటన జరిగింది. పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు. పోస్ట్ మార్టం నిమిత్తం మృతదేహన్ని గాంధీ ఆస్పత్రికి తరలించారు. జనగాం ప్రాంతానికి చెందిన ఈ ఇద్దరు గత కొన్నేళ్లుగా ఉప్పల్ నివాసం ఉంటున్నారు.



## కలిసి పోర్న్ చూశారు సోదరి ప్రెగ్నెంట్.. సోదరుడు అరెస్టు

**✍ జయభేరి, ముంబై మే 21 :**

ఆ ఇద్దరూ కలిసి పోర్న్ చూశారు.. సోదరి ప్రెగ్నెంట్.. నవీ ముంబైలో పోలీసులు 13 ఏళ్ల కుర్రాడిని అరెస్టు చేశారు. ఐపీసీ, పోక్సో చట్టాల కింద అతన్ని అదుపులోకి తీసుకున్నారు. 15 ఏళ్ల సోదరి గర్భం దాల్చడానికి కారణమైన 13 ఏళ్ల పిల్లోడిని అరెస్టు చేశారు. తాను ప్రెగ్నెంట్ కావడానికి సోదరుడే కారణమని ఆ అమ్మాయి పోలీసులకు చెప్పింది. అయితే ఆ ఇద్దరూ కలిసి పోర్న్ చూడడం వల్లే ఇదంతా జరిగినట్లు తెలుస్తోంది. వాషి జనరల్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. డిసెంబర్ 2023లో అన్నాచెల్లెళ్లు ఇద్దరూ తొలిసారి సెక్స్‌లో పాల్గొనేందుకు ప్రయత్నించారని, కానీ ఆ ప్రయత్నంలో వాళ్లు విఫలమైనట్లు ఈ కేసును విచారిస్తున్నట్లు పోలీసు అధికారి వెల్లడించారు. అయితే ఈ ఏడాది జనవరిలో ఆ అమ్మాయి తన సోదర్ని రేప్ చేసినట్లు తెలుస్తోంది. బాధితురాలు తన నెలసరి తప్పడంతో ఈ విషయాన్ని తల్లికి చేరవేసినట్లు పోలీసులు వెల్లడించారు. ఖండేశ్వర్ పోలీసు స్టేషన్‌కు కేసును ట్రాన్స్‌ఫర్ చేశారు. మైనర్ బాలుడి విషయంలో ఏం చేయాలన్న అంశాన్ని చైల్డ్ వెల్ఫేర్ కమీషన్ చూసుకుంటుందన్నారు. ఐపీసీలోని 376, 376(2) సెక్షన్ల కింద పిల్లోడిపై కేసు బుక్ చేశారు. పోక్సో చట్టంలోని 4,6,8,12 సెక్షన్ల కింద కూడా కేసు నమోదు చేశారు.

▶▶ మొదటిపేజీ తరువాయి

## వారణాసిలో వార్ వన్ సైడే

కూర్చోకుండా ఇంట్లో వాళ్ళతో పాటు ఇరుగుపొరుగు వారితోను ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకునేలా చూడాల్సిన బాధ్యత మహిళలదే అని సంజయ్ వారికి సూచించారు. శ్రీ రామ తారక ఆంధ్రా ఆశ్రమం లో వారణాసి తెలుగు సమితి కార్యదర్శి వి వి. సుందర శాస్త్రి తో భేటీ అయిన బండి సంజయ్ తెలుగు వారి పోలింగ్ నూటికి నూరు శాతం జరిగేలా చూడాలని కోరారు. సుబ్రహ్మణ్య జోషి, మహేష్ బాబు తదితర తెలుగు ప్రముఖులతో సంజయ్ కలిసి మోడీని భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. పలు మఠాలు, సత్రాల్లో తెలుగు సంఘాలతో జరిగిన సమావేశాల్లో స్థానిక కార్పొరేటర్ ముఖర్జీ, బీజేపీ నాయకులు గజానంద్ జోషి, మహేష్ బాబు, పాఠక్ తో పాటు హైదరాబాదు నుంచి వెళ్లిన బిజెపి నాయకులు గీతా మూర్తి, బొమ్మ జయశ్రీ, ఉమారాణి, సంగప్ప, విక్రమ్ రెడ్డి, గడ్డం శ్రీనివాస్ పరిణిత తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ v/s బీఆర్ఎస్

కలవనుండడంతో అడ్లూరి లక్ష్మణ్ కూడా సీఎమ్ఓ అపాయింట్మెంట్ తీసుకోనున్నట్లు తెలుస్తోంది.బాధ్యత గల మంత్రిగా పనిచేసిన మల్లారెడ్డి సుచిత్రలోని సర్వేనెంబర్ 80లో చేసిన ఘనకార్యాలు ఏంటో.. సీఎం రేవంత్ రెడ్డికి వివరించాలని అడ్లూరు భావిస్తున్నారు. అయితే ఇద్దరి ఎమ్మెల్యేల మధ్య పంచాయతీ పెద్దగా వ్యవహరించబోతున్న ముఖ్యమంత్రి రేవంత్..ఈ విషయంలో ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనేది ఆసక్తికరంగా మారింది.

## ప్రజల వాహన దారుల రక్షణే ప్రధాన ధ్యేయం

వాహనాలు నడిపి ఎంతో మంది ప్రాణాలు పోగొట్టుకున్నవారు ఉన్నారని పుత్ర సోకానికి గురికా వద్దని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు తెలియని మైనర్లకు వాహనాలు ఇచ్చి వారిని ప్రోత్సహించడం వల్ల వారు తెలిసి తెలియని డ్రైవింగ్ వల్ల ప్రమాధాలకి కారణం అవుతున్నారని దీనిని దృష్టిలో ఉంచుకొని జిల్లాలో స్పెషల్ డ్రైవ్ లు నిర్వహించి పట్టుబడిన వారి తల్లిదండ్రులు, వాహనాల యజమానుల పై కేసులు నమోదు చేయడం జరుగుతుదని హెచ్చరించారు. జిల్లాలో నిబంధనలు విరుద్ధంగా వాహనాలకు సైరన్లు బిగిస్తే వాహనాలు సీజ్ చేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, నెల రోజుల వ్యవధిలో జిల్లాలో నిబంధనలకు విరుద్ధంగా సైరన్లు బిగించిన 30, వాహనాలపై కేసులు నమోదు చేసి వాహనాలు సీజ్ చేయడం జరిగిందన్నారు. సైరన్లు తీపించి చట్ట ప్రకారం ఉండవలసిన సైలెన్సర్లను బాధితులతో బిగింప చేయడం జరిగింది. జిల్లాలో సైలెన్సర్ లను తీసివేసి శబ్ద కాలుష్యం చేసే వాహనాలపై , అధిక వేగంతో త్రిబుల్ రైడింగ్ చేస్తూ ఇతరులను ఇబ్బందులకు గురి చేస్తున్న వాహనాలను సీజ్ చేయడంతో పాటుగా కేసులు నమోదు చేయడం జరుగుతుందని పోలీస్ కమిషనర్ హెచ్చరించారు. ఈ మధ్యకాలంలో కొంతమంది సిద్దిపేట పట్టణ శివారు ప్రాంతంలో రంగనాయక సాగర్ ప్రాజెక్టు పరిసర ప్రాంతాలలో బైక్ రైడింగ్ నిర్వహిస్తున్నారని తెలిసింది, వారిపై సీసీ కెమెరాలు ద్వారా ప్రత్యేక నిగా ఏర్పాటు చేయడం జరిగింది. అట్టి వాహనదారులను పట్టుకొని చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి తగు చర్య తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. నిబంధనలకు విరుద్ధంగా సైలెన్సర్లు బిగించుకున్న వాహనాలు కనబడితే వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్లో సమాచారం అందించాలి సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుంది. సిద్దిపేట, గజ్వేల్, పట్టణంలో సంబంధిత ట్రాఫిక్ పోలీస్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్లకు సమాచారం అందించాలని పోలీస్ కమిషనర్ సూచించారు.

## ఏసీపీపై ఏసీబీ

ఏసీపీగా పనిచేశారు. ఇబ్రహీంపట్నం రియల్ మర్డర్ కేసులో ఉమా మహేశ్వరరావు సస్పెండయిన సంగతి తెలిసిందే. డబుల్ మార్డర్ నిందితుడు మట్టారెడ్డి నుంచి ముడుపులు తీసుకున్నాడని ఉమామహేశ్వరరావుపై అభియోగాలు ఉన్నాయి.

**రాజన్న జిల్లాలో పట్టుబడిన సీనియర్ అసిస్టెంట్**

మరో పక్క తెలంగాణలో అవినీతి అధికారుల భరతం పడుతోంది ఏసీబీ. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం అవినీతి నిరోధక శాఖ అధికారులు దాడులు నిర్వహించారు. పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖలో సీనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వర్తిస్తున్న జోగినపల్లి భాస్కర్ రావు రూ. ఏడు వేలు లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు. గంభీరావుపేట మండలం లింగన్నపేట గ్రామానికి చెందిన కాంట్రాక్టర్ వెంకటేష్ బిల్లుల మంజూరు కోసం రూ.ఎనిమిది వేలు లంచం డిమాండ్ చేశారు. దీంతో వెంకటేష్ ఏసీబీని సంప్రదించారు. సోమవారం ఏడు వేల రూపాయలు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా భాస్కర్ రావును అదుపులోకి తీసకున్నట్లు డీఎస్పీ వీవీ రమణమూర్తి తెలిపారు.

**పట్టుబడిన తహసీల్దార్**

హన్మకొండ జిల్లా కమలాపూర్ మండల తాహసీల్దార్ మాధవి ఏసీబీకి చిక్కారు. ధరణి ఆపరేటర్ ద్వారా ఓ రైతు నుంచి లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. కన్నూరు గ్రామానికి చెందిన గోపాల్ మే 9న మీసేవలో విరాసత్ కోసం రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. ఈ క్రమంలో గోపాల్ నుంచి రూ. 30 వేలు లంచం డిమాండ్ చేశారు. తహసీల్దార్ మాధవితోపాటు ధరణి ఆపరేటర్ రాకేశ్ రూ.5 వేలు డిమాండ్ చేశారు. దీంతో బాధిత రైతు ఏసీబీని ఆశ్రయించాడు. పక్కా ప్లాన్ ప్రకారం రంగంలోకి దిగిన అధికారులు ఎమ్మార్వో మాధవి రూ. 5 వేలు, ధరణి ఆపరేటర్ రూ.1000 లంచం తీసుకుంటుండగా పట్టుకున్నారు.

విద్యుత్ కనెక్షన్ ఇచ్చేందుకు లంచం

నల్గొండ జిల్లా చింతపల్లిలో రైతు నుంచి రూ.20 వేలు లంచం తీసుకుంటూ ఓ విద్యుత్ ఉద్యోగి ఏసీబీకి చిక్కాడు. చింతపల్లిలో విద్యుత్‌శాఖ ఉద్యోగిగా వేణు పనిచేస్తున్నాడు. బోరుకు విద్యుత్ కనెక్షన్ ఇచ్చేందుకు సూర్యనారాయణ అనే రైతును రూ.50 వేల లంచం అడిగాడు. దీంతో బాధితుడు ఏసీబీని ఆశ్రయించాడు. దీంతో పథకం ప్రకారం రూ.20 వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు వేణును పట్టుకున్నారు. భద్రాద్రిలో రైతు నుంచి రూ.లక్ష లంచం తీసుకుంటూ అశ్వారావుపేట ట్రాన్స్‌కో ఏఈ శరత్ కుమార్ ఏసీబీకి చిక్కాడు. వ్యవసాయ క్షేత్రానికి ట్రాన్స్‌ఫార్మర్ ఇచ్చేందుకు కొనకళ్ల ఆదిత్య అనే రైతును లంచం అడిగాడు శరత్‌కుమార్. ఈ క్రమంలో బాధితుడు ఏసీబీని ఆశ్రయించడంతో అధికారులకు శరత్‌కుమార్ లంచం తీసుకుంటూ దొరికిపోయాడు. అనంతరం అశ్వారావుపేట సబ్ స్టేషన్‌లోనూ ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు.

---

## బీజేపీకి 370 సీట్లు దాటకపోవచ్చు

▸▸ ప్రశాంత్ కిషోర్

**జయభేరి, న్యూ ఢిల్లీ మే 21:**

లోక్‌సభ ఎన్నికల్లో భారతీయ జనతాపార్టీ విజయంపై ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ కీలక వ్యాఖ్యలు చేశారు. బీజేపీని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మరోసారి విజయపథంలో నడిపించే అవకాశం ఉందన్నారు. అయితే, కమలం నేతలు చెబుతున్నట్లు ఆ పార్టీకి 370 సీట్లు దాటకపోవచ్చని అంచనా వేశారు. జాతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ప్రశాంత్ కిషోర్ ఈ వ్యాఖ్యలు చేశారు. 'మోదీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమి మరోసారి అధికారంలోకి వస్తుందని నేను భావిస్తున్నాను. 2019 ఎన్నికల్లో గెలిచిన సీట్లకంటే ఈసారి కొంచెం ఎక్కువ స్థానాలు గెలుచుకోవచ్చు. కానీ వారు (బీజేపీ నేతలు) చెబుతున్నట్లు 370 సీట్లు మాత్రం దాటకపోవచ్చు' అని ప్రశాంత్ కిషోర్ అన్నారు.

# రేవ్ పార్టీల బాగోతం..

# విచ్చల విడి తనానికి ప్రతిరూపం..

సంస్కృతి మాటున విష సంస్కృతి వికృత రూపం.. రేవ్ పార్టీల బాగోతం.. విచ్చల విడి తనానికి ప్రతిరూపం... మత్తు మస్త్ మజా సంతోషాలను అందిస్తోంది. నిజానికి మత్తులో మునగడానికి చిన్న పెద్ద వావి వరస అనే తేడా లేకుండా నేటి యువత మధ్యతరగతి జీవితాలు కూడా ఈ రొంపిలో పడిపోయి జీవితాన్ని నాశనం చేసుకుంటున్నాయి... ఇలాంటి నేపథ్యంలో తాజాగా రేవ్ పార్టీల బాగోతం ఇప్పుడు మీడియా ముందుకు వచ్చి ఇంట్లో నాలుగు గోడల మధ్య జరగాల్సిన ఆ పని బజారులో పడి నానా రభస మొదలవుతుంది... దీనిపై 'జయభేరి' అందిస్తున్న కౌంటర్ విత్ కడారి శ్రీనివాస్ రాజకీయ సమగ్ర విశ్లేషణ...



**జయభేరి, హైదరాబాద్ :**

తెలంగాణ అంటేనే సాంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక. ఇక్కడ సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించే పండుగలు పర్వదినాలు ముఖ్యంగా చెప్పుకోదగ్గది బతుకమ్మ పండుగ. అంటే స్త్రీని మనం తల్లిగా అమ్మగా దేవతగా ఆరాధించి పూజించుకునే తెలంగాణ గడ్డమీద ఇలాంటి భక్తి భావం ఉప్పొంగిన చరిత్ర ఈ నేలకు పునర్జీవాన్ని పోసుకొచ్చింది.. ఇదంతా ఎందుకు అని మీరు అనుకోవచ్చు... అసలైన కథ నిన్న మొన్న మీడియాలలో విచ్చలవిడిగా విశ్రుంకలాలు విప్పుతూ క్షణికానందాల కోసం మత్తు మజా కోసం మస్తుగా మజా రాయిల్లు హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో కాదు రాష్ట్రాలు దాటి ఎల్లలు దాటి రేవ్ పార్టీల పేరుతో విచ్చలవిడిగా సంతోషాన్ని నింపుకుంటున్నారు.

అసలు ఇలాంటి విష సంస్కృతి మనకి ఎక్కడిది!? సినిమా మోజులో పడి కొంతమంది జీవితాన్ని పని చేసుకుంటే మరి కొంతమంది సెలబ్రిటీలు గా ఉన్న వాళ్లే ఈ రేవ్ పార్టీలలో తమదైన శైలీలలో ఆనందం శృతి మించిన దాఖలాలను మనం చూస్తున్నాం... తాజాగా పరాయి రాష్ట్రంలో రేవు పార్టీలకు వెళ్లిన హేమ అడ్డంగా బుక్ అయిన తర్వాత నన్ను మీడియా వక్రీకరిస్తుంది అని చెప్పి ఒక సెల్ఫీ వీడియో తీసి నేను హైదరాబాదు ఫామ్ అవుసుల్లే ఉన్న అని పోస్ట్ చేసింది... అంతే మన పోలీసు వారు ఊరుకుంటారా వెంటనే ఆ వీడియోను రిలీజ్ చేసి అక్కడ ఉన్న పోలీసులతో మరో వీడియో ఫుటేజ్ ని రిలీజ్ చేసింది.. ఇంకేముంది సదరు ఈ మహాతల్లి ఎక్కడ ఉందో బట్ట బయలు అయిపోయింది... అంటే చెరపకురా చెడేవు అన్న మాదిరిగా తానేదో శుద్ధపూసను అని చెప్పుకుంటున్న ఆ నేపథ్యంలోనే అడ్డంగా బుక్ అయిపోయింది సినీనటి హేమ... ఇంకా మిగతా కోలో హీరో శ్రీకాంత్ కూడా ఉన్నట్టు ఆరోపణలు వస్తున్నాయి...

ఈ నేపథ్యంలో హైదరాబాదులో భారీగా డ్రగ్స్ స్వాధీనం జరుగుతున్న ఒకవైపు కన్నడ సీరియల్ నటీనటులు కూడా మోడల్స్ , 75 శాతం పైగా ఏపీ తెలంగాణ వాసులుగా ఇలా రకరకాలుగా బెంగళూరులో జరిగిన రేవు పార్టీలో మత్తులో ఊగిపోతూ జబర్దస్త్ ఎంజాయ్ చేస్తూ రెండు తెలుగు రాష్ట్రాల పరువును బజారుకీడ్చారు. ఒకవైపు తెలంగాణ నార్కోటిక్ బ్యూరో అధికారులు మారక దవ్యాలపై ఉక్కు పాదం మోపుతున్నారని చెబుతూనే ఇంకోవైపు బెంగుళూరులో ఎలక్ట్రానిక్ సిటీ పరిధిలో జిఆర్ ఫామ్ హౌస్ లో బర్త్ డే పార్టీ పేరుతో రహస్యంగా రేవు పార్టీ నిర్వహించినట్లు మీడియా ముఖంగా తెలుస్తోంది.. అయితే 12 గంటలకు ముగియాల్సి ఉన్న ఆ తర్వాత కూడా డిజె సౌండ్ లతో హోరెక్కించి రేవు పార్టీలను నిర్వహిస్తున్న నిర్వాహకులను సైతం కేసు నమోదు చేశారు పోలీసులు..

అసలు తెలంగాణ రాష్ట్రంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్నప్పుడు కూడా మరి ఇంత విచ్చలవిడిగా మత్తు ఎంజాయ్మెంట్లో మునిగి తేలలేదు.. కానీ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తర్వాత కూడా తెలంగాణ పరువును పూర్తిగా సినిమా ఇండస్ట్రీ విచ్చలవిడి సంతోషాలను మరొక్కసారి బయటికి చూపించింది. అంటే తెలంగాణకు ఉన్న భౌగోళిక ముఖచిత్రాన్ని పూర్తిగా ప్రశ్నార్థకంగా మారేలా చేసింది. ఎందుకంటే పోరాటాల పురిటిగడ్డగా పేరు పొందుకున్న తెలంగాణ చరిత్ర సాహిత్యం కవులు కళాకారులు ఇలా చెప్పుకుంటూ పోతే ఈ నేల తల్లికి ఓ గొప్ప చరిత్ర ఉంది. అలాంటి తెలంగాణ రాష్ట్రంలో ఉన్న సినీ తారలు మహిళలు ఇంత విచ్చలవిడితనాన్ని కోరుకోవడం దేనికి సంకేతం..!? డబ్బు ఎక్కువగా సంపాదించిన తర్వాత ఆ డబ్బులు ఏం చేయాలో తెలియక ఇలా చేస్తారని కొంతమంది అభిప్రాయాన్ని వెళ్లబుచ్చుతున్నారు. మరి కొంతమంది డబ్బు ఎక్కువగా సంపాదించిన తర్వాత మనిషిలోని రాక్షస రూపం బయటపడుతుంది అని మరికొందరు అభిప్రాయపడుతున్నారు.. ఏది ఏమైనా తెలంగాణ అటు ఆంధ్రప్రదేశ్ తెలుగు రాష్ట్రాల పరువును బెంగుళూరులో తాకట్టు పెట్టిన రేవు పార్టీల పుణ్యమా అని ఒక్కొక్కసారి మన కుటుంబంలో ఉన్న ఆడపిల్లలను చూస్తే భయమేస్తోంది.. ఎందుకంటే విష సంస్కృతిలో మనం చదువు నేర్పించాలి అనుకుంటున్నాం... ఇలాంటి ఆషారాలు అలవాట్లు విద్యార్థులకు ముఖ్యంగా అమ్మాయిల్లో ఈ ఆలోచన పుడితే రాను రాను భవిష్యత్ తరాలు పూర్తిగా మత్తులో మజాల పేరిట జీవితాన్ని బోగిపాలు చేసుకుంటారు.

ఒకవైపు తెలంగాణ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి మత్తు పదార్థాల పై కఠిన చర్యలు తీసుకునేలా అనేక చర్యలు చేపడుతున్న ఈ నేపథ్యంలోనే ఇలాంటి ఘటనలు చోటు చేసుకోవడం పూర్తిగా ప్రభుత్వ పని తీరుకు సవాల్గా నిలుస్తోంది...

మత్తు వదలరా నిద్దుర మత్తు వదలరా అని ఆనాడు సిని కవి పాడాడేమో గానీ ఇప్పుడు అదే సినీ కవి ఉంటే మత్తు వదలరా మద్యం చిత్తూ చేయూను కదరా అని రాసేవాడు ఏమో.....

ఇలాంటి రేవు పార్టీలను విచ్చలవిడి తనాన్ని ఎక్కడికి అక్కడ కట్టడి చేయకపోతే రానున్న భవిష్యత్ తరాలకు ఇది ఒక వేదికగా మారక తప్పదు..

ఇలాంటి పార్టీలకు ఇలాంటి సంతోషాలకు అసలు అవకాశం కల్పించకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని పలు అభిప్రాయపడుతున్నారు...

సంతోషం సుఖం దుఃఖం ఆనందం ఏదేమైనా శృతి మించకుండా ఉంటే ఆనందంగా సంతోషంగా ఉంటుంది. శృతి మించి మత్తులో రేవు పార్టీల నిర్వహించే నిర్వాహకులను పూర్తిగా కట్టడి కచ్చితంగా చేయాలి... లేకపోతే ప్రతి ఇంటిలోనే ఉన్న ఆడపిల్ల ఇలాంటి విషస్ సంస్కృతి వలలో చిక్కి జీవితాన్ని బలి చేసుకోక తప్పదు ఇది ఒక హెచ్చరికగా భావించి ఇలాంటి వారిపై చట్టపరంగా చర్యలు తీసుకొని మరొకసారి ఇలాంటి పార్టీలను జరగకుండా చూసుకునే బాధ్యత ప్రభుత్వంపైనే ఉంది..



కడారి శ్రీనివాస్
కాలమిస్ట్, సీనియర్ జర్నలిస్ట్, కవి, రచయిత
గాయకులు, సామాజిక ఉద్యమకారులు

---

# ఆప్ కు మరో ముప్పు

**జయభేరి, న్యూఢిల్లీ, మే 21:**




దేశ రాజధాని ఢిల్లీలో అధికారంలో ఉన్న ఆప్ సర్కార్ కేంద్ర ప్రభుత్వానికి కొరకరాని కొయ్యగా మారింది. ఈ క్రమంలో ఇటీవల ఆప్ సీఎం అరవింద్ కేజ్రీవాల్ లిక్కర్ స్కామ్ కేసులో బెయిల్ తీసుకుని బయటకు వచ్చారు. అయితే ప్రస్తుతం ఇప్పటికీ బీజేపీఆప్ మధ్య పోరు కొనసాగుతూనే ఉంది. ఈ క్రమంలోనే తాజాగా ఆమ్ ఆద్మీ పార్టీకి మరో కొత్త సమస్య ఎదురయింది. అరవింద్ కేజ్రీవాల్ పార్టీ AAP ఫారెక్స్ నిబంధనలకు విరుద్ధంగా విదేశాల నుంది నిధులను పొందినట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ హోం మంత్రిత్వ శాఖకు సమాచారం అందించింది. ఈ క్రమంలో మొత్తంగా ఆప్ రూ.7.08 కోట్లను పొందినట్లు ఈడీ గుర్తించింది. 2014 నుంచి 2022 మధ్య కాలంలో కేజీవాల్ పార్టీకి ఈ నిధులు ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాల నుంచి అందాయని తాజాగా వెల్లడైంది.ఆమ్ ఆద్మీ పార్టీ 2022 వరకు అమెరికా, కెనడా, ఆస్ట్రేలియా, సౌదీ అరేబియా, న్యూజిలాండ్, యూఏఈ, కువైట్, ఒమన్ సహా మరిన్ని దేశాల నుంచి వివిధ దాతల నుంచి విరాళాల రూపంలో నిధులను పొందినట్లు ఈడీ పేర్కొంది. రాజకీయ పార్టీలకు విదేశీ విరాళాలపై ఉన్న ఆంక్షలను తప్పించుకునేందుకు AAP తమ ఖాతాల పుస్తకంలో విదేశీ దాతల వాస్తవ గుర్తింపును దాచిపెట్టిందని ఈడీ దర్యాప్తుల్లో గుర్తించింది. విదేశాల నుంచి సేకరించిన నిధులన్నీ ఆప్ ఐడిబిఐ బ్యాంక్ ఖాతాకు జమ అయ్యాయని గుర్తించింది. ఢిల్లీ ఎమ్మెల్యే దుర్గేష్ పాఠక్‌తో సహా ఆప్ నేతలు విదేశీ నిధులను స్వాహా చేసినట్లు గుర్తించినట్లు ఏజెన్సీ తెలిపింది.ఫారిన్ కంట్రిబ్యూషన్ రెగ్యులేషన్ యాక్ట్ (FCRA) 2010, ప్రజాప్రాతినిధ్య చట్టం 1951లోని నిబంధనలను ఉల్లంఘిస్తూ.. విదేశీ దాతల ఐడెంటిటీలు, జాతీయతలను దాచిపెట్టడం, వివరాలు తప్పుగా ప్రకటించడం, తారుమారు చేయడం ద్వారా నిధులను సేకరించినట్లు కేంద్ర ఏజెన్సీ తెలిపింది. ఆమ్ ఆద్మీ పార్టీ వాలంటీర్లు, కార్యనిర్వాహకుల మధ్య ఈమెయిల్ సంభాషణ ద్వారా ఆరోపణలు రుజువైనట్లు ఈడీ పేర్కొంది. పార్టీ అమెరికా, కెనడాల్లో క్యాంపెయిన్ ద్వారా నిధులను సమీకరించి ఫారిన్ కంట్రిబ్యూషన్ రెగ్యులేషన్ యాక్ట్ పాటించటంలో విఫలమైందని ఈడీ పేర్కొంది. దర్యాప్తు సమయంలో ఈడీ పరిశీలించిన డేటా ప్రకారం.. కేజ్రీవాల్ పార్టీకి విరాళాలను అనేక మంది దాతలు ఒకే పాస్‌పోర్ట్ నంబర్లు, ఒకే ఈమెయిల్ ఐడీ, మొబైల్ నంబర్, క్రెడిట్ కార్డ్‌లను విరాళం అందించేందుకు వినియోగించినట్లు గుర్తించింది. పాకిస్థాన్ నుంచి హెరాయిన్ స్మగ్లింగ్‌లో ప్రమేయం ఉన్న అంతర్జాతీయ డ్రగ్స్ కార్టెల్‌పై పంజాబ్ ఫజిల్కా జిల్లాలో నమోదైన కేసులో దర్యాప్తు చేస్తున్న క్రమంలో ఆప్ విదేశీ నిధుల వ్యవహారం బయటపడింది. ఫజిల్కాలోని ప్రత్యేక కోర్టు పంజాబ్‌లోని భోలాత్‌కు చెందిన అప్పటి ఆప్ ఎమ్మెల్యే సుఖ్‌పాల్ సింగ్ ఖైరాను నిందితుడిగా విచారణకు సమన్లు జారీ చేసింది. ఈ క్రమంలో నిర్వహించిన సోదాల్లో విదేశీ విరాళాల వివరాలతో కూడిన పత్రాలు అధికారులకు లభ్యమయ్యాయి. మరో పక్క ఆప్ ఈ అభియోగాలను తిరస్కరించింది. ఇది ఆప్ పరువు తీసేందుకు బీజేపీ పన్నిన కుట్ర అని ఢిల్లీ మంత్రి అతిషి పేర్కొన్నారు.

# యువతకు వరం వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రం

- సెట్విన్ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన 450 విద్యార్థులకు పరీక్షలు
- పరీక్షలను పరిశీలించిన సెట్విన్ ఎం.డి వేణుగోపాల్ రావు



**జయభేరి, మేడిపల్లి :**

తెలంగాణ యూత్ సర్వీసెస్ ఆధ్వర్యంలో పీర్జాది గూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సెట్విన్ సెంటర్ లో వివిధ వృత్తి, విద్యా, నైపుణ్య కోర్సులలో శిక్షణ పొందిన విద్యార్థులకు నిర్వహించిన పరీక్షలు, వ్రాయు విధానాన్ని సెట్విన్ ఎం.డి వేణుగోపాల్ రావు, మేడిపల్లి సెంటర్ ఇంచార్జ్ వనజ కలిసి పరిశీలించారు. సెట్విన్ శిక్షణ కేంద్రంలో కంప్యూటర్, బ్యూటిషియన్, ఫ్యాషన్ డిసైనింగ్, ఏసీ, ఫ్రిడ్జ్, మొబైల్ రిపేరింగ్, మగ్గం వర్క్స్, జ్యుట్, పేపర్ బ్యాగ్ మొదలైన కోర్సులలో శిక్షణ పొందిన నగరంలోని వివిధ కేంద్రాలలో శిక్షణ పొందిన సుమారు 450 మంది విద్యార్థిని, విద్యార్థులు పాల్గొని ఇక్కడ సెంటర్ లో పరీక్షలు రాస్తున్నారని వనజ తెలిపారు. 3 రోజుల



పాటు జరిగే ఈ పరీక్షల నిర్వహణకు విద్యార్థులకు అవసమైన మౌళిక వసతులు కల్పించామని, పరీక్షల్లో ఉత్తీర్ణులైన విద్యార్థులకు సర్టిఫికేట్ అందజేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. వచ్చే వారం నుండి కొత్త బ్యాచ్ లకు శిక్షణ తరగతులు ప్రారంభించడం జరుగుతుందని నగరంలోని నిరుద్యోగ యువతీ యువకులు, మహిళలు ఆసక్తి కలిగిన వారు అవకాశాన్ని వినియోగించుకొని వృత్తివిద్యా, నైపుణ్య కోర్సులలో శిక్షణ పొంది తాము ఎంచుకున్న రంగాలలో ఉన్నత శిఖరాలు అధిరోచించాలన్నారు.
కోర్సులు, ఇతర వివరాల కోసం సంప్రదించగలరు. పీర్జాదిగూడ సెట్విన్ సెంటర్ నెంబర్ : 7207816959



## ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్నను గెలిపించండి

- తీన్మార్ మల్లన్నకు కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి యువజన సంఘాలు సంపూర్ణ మద్దతూ

**జయభేరి, హనుమకొండ సిటీ బ్యూరో, మే 21:**

వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టబద్రుల MLC అభ్యర్థిగా పోటీ చేస్తున్న తీన్మార్ మల్లన్నకు కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి యువజన సంఘాలు సంపూర్ణ సంపూర్ణ మద్దతూ తెలియజేసింది. ఏఐ వైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు Dr. వలి ఉల్లా ఖాద్రీ, యూనివర్సిటీ సీని యర్ విద్యార్థి నాయకులు ప్రేమ్, కేయూ జాక్ నాయకులు దుర్గం సారయ్య, కన్నం సునిల్ టీఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ నాయకులు కార్తీక్, ఎన్ ఎస్ యుఐ జిల్లా అధ్యక్షులు పల్లకొండ సతీష్ కాకతీయ యూనివర్సిటీ మొదటి గేట్ వద్ద కరపత్రాలను విడుదల చేసి తీన్మార్ మల్లన్నకి సంపూర్ణ మద్దతుని ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఎమ్మెల్సీ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్న గెలిపించడం వల్లవిద్యావంతుల నిరుద్యోగులు, ప్రజలు పక్షాన కాక తెలంగాణలో సబ్బండ వర్గాల ప్రక్షాన ప్రశ్నించడాన్ని పోరాడటనికి మండలకి పంపించినట్లు అవుతుంది అని అన్నారు. ప్రశ్నించే గొంతుక, నిత్యం ప్రజల సమస్యలపై పోరాడే వ్యక్తి, గత ప్రభుత్వంలో జరిగిన అక్రమాలను, అరాచకాలును ఎప్పటికప్పుడు ప్రజల ముందు ఉంచి నికార్సైన జర్న లిస్టుగా పేరుందిన తీన్మార్ మల్లన్నకు మొదటి(1) ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ మీడియా సమావేశంలో రామంచ శ్రీను, TSF సిటీ ప్రెసిడెంట్ నాగారం మణితేజసునీత, రాజేశ్వరి, మనిలాగని తదితరులు పాల్గొన్నారు.



## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**జయభేరి, మేడ్చల్:**

గుండ్లపోచంపల్లి విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని మైసమ్మగూడలో బుధవారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు ఏఈ వెంకట్ గౌడ్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. 11కేవీ విద్యుత్ లైన్ మరమ్మతు పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. మైసమ్మగూడ పరిధిలో ఉదయం 9:30 గం.ల నుండి మధ్యాహ్నం 1:30 గం.ల వరకు విద్యుత్ సరఫరా కు అంతరాయం కలువుతుందన్నారు. అలాగే దులపల్లి 11కేవీ ఫిడర్ డిఆర్ఎస్ స్కూల్, సన్ యుగా అపార్ట్ మెంట్స్, రేణుక విల్లాస్ పరిదిలో మధ్యాహ్నం 2:30గం.ల నుండి సాయంత్రం 5:00 గం.ల వరకు విద్యుత్ సరఫరా ఉండదని, ఇందుకు వినియోగదారులు సహకరించాలన్నారు.

## యువతి అదృశ్యం



**జయభేరి, మేడ్చల్ :**

ఇంట్లో ఎవ్వరూ లేని సమయంలో ఇంటి నుండి వెళ్లిన యువతి అదృశ్యమైన సంఘటన మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్ఐ మురళీధర్ తెలిపిన వివరాల ప్రకారం ఒరిస్సా రాష్ట్రానికి చెందిన తృప్తి రంజన్ గత కొంత కాలంగా మండలంలోని రాయిలపూర్ గ్రామంలో కుటుంబంతో కలిసి నివాసం ఉంటూ స్థానికంగా కూలి పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. కాగా మంగళవారం ఉదయం రంజన్ బిస్వాల్ దంపతులు కూలీ పనులను ఇంటి నుండి వెళ్లి సాయంత్రం తిరిగి ఇంటికి చేరుకోగా ఇంట్లో ఉండాల్సిన వారి కుమార్తె స్వీటీ బిస్వాల్(16) ఇంట్లో కనిపించలేదు. చుట్టుపక్కల వెతికినా ఆచూకీ లభ్యం కాకపోవడంతో మేడ్చల్ పోలీసులను ఆశ్రయించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## చెరువులో పడి వ్యక్తి మృతి



**జయభేరి, మేడ్చల్:**

చెరువులో పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన పెట్ భాషిరాబాద్ పోలీస్ స్టేషన్లో చోటుచేసుకుంది. మంగళవారం గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలో నారాయణ చెరువులో ఓ వ్యక్తి మృతదేహన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని బయటకు తీసి మృతుడు శెరాడం నాగేష్ (45) అని నిర్దారించారు. నాగేష్ బతుకుదెరువు కోసం మేడ్చల్ జిల్లా గుండ్లపోచంపల్లి కి వచ్చి 20 సంవత్సరాలు ఇక్కడే జీవనం సాగిస్తున్నాడు. మృతుడు నాగేష్ కూతురు పెళ్ళి కోసం కొంత సొంత గ్రామంలో ఇంటి నిర్మాణానికి కొంత అప్పులు చేశాడని అప్పుల బాధతోనే ఆత్మహత్య చేసుకున్నాడని బంధువులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

## ఆర్థిక అక్షరాస్యత దిశగా అందరూ అడుగులు వేయాలి

- మేడ్చల్ జిల్లా ఉద్దమర్రి లో ఆర్థిక అక్షరాస్యతపై ప్రజలకు అవగాహన
- ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి - డీఆర్ డీవో సాంబశివరావు



**జయభేరి, మే 21:**

ఆర్థిక అక్షరాస్యత ను పెంపొందించే దిశగా కృషి చేయాల్సిన అవసరం ఉందని, అదేవిధంగా గ్రామీణ ప్రాంత ప్రజలందరూ బ్యాంకులు అందిస్తున్న సేవల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా రూరల్ డెవలప్మెంట్ అధికారి సాంబశివరావు అన్నారు. మూడు చింతల పల్లి మండలం ఉద్దమర్రి గ్రామంలో ఎస్ ఎస్ టీ ఎన్జీవో సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కుట్టు మిషన్ సెంటర్ ను ఆయన పరిశీలించారు. అనంతరం ఆర్థిక అక్షరాస్యత పై ప్రజలకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పథకాలన్నీ బ్యాంకుల ద్వారా ప్రజలందరికీ చేరవేసే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు. స్వచ్ఛంద సేవా



సంస్థల ద్వారా ప్రజల్లో ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన కల్పిస్తున్న సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ (ఎస్ ఎస్ టీ) ఎన్జీవో సంస్థకు ఆయన అభినందనలు తెలిపారు. సుకన్య సమృద్ధి యోజన పథకంలో భాగంగా 10 ఏళ్ల లోపు బాలికలకు పొదుపు ఖాతాలను ప్రారంభించి, 100% సాధించిన గ్రామంగా ఉద్ద మర్రి గ్రామాన్ని తీర్చిదిద్దాలని గ్రామ అధికారి, మరియు సిబ్బందికి సూచించారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆర్థిక చేకూర్పులో భాగంగా ఆర్థిక అక్షరాస్యతను ప్రజల్లో పెంపొందించడానికి ఆర్థిక మోసాలను అరికట్టడానికి, మరియు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు ఎస్ ఎస్ టీ జిల్లా కోఆర్డినేటర్ అంబిక, కీసర సి ఎఫ్ ఎల్ విశ్వనాథ్ లు వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మోహన్ సింగ్, బిపిఎం రమేష్, షరీఫా, మహిళా సంఘాల సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.


## భక్తిశ్రద్ధలతో బొడ్రాయి ప్రథమ మహోత్సవం

- తెలంగాణ రాష్ట్ర మహిళా సర్పంచుల అధ్యక్షురాలు జూలూరు ధనలక్ష్మి బాల నారాయణ గౌడ్



**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ మండల తాటికోల్ గ్రామంలో మంగళవారం త్రయోదశి రోజు గ్రామ రక్షణకు, గ్రామ అష్టైశ్వర్యాలు సిద్ధికి బొడ్రాయి గౌరీ శీతలమాత, ముత్యాలమ్మ తల్లి, గ్రామదేవతల ప్రత్యేక పూజలు శాస్త్రోక్తంగా వైభవంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర మహిళా సర్పంచుల అధ్యక్షురాలు, తాటికోల్ గ్రామ సర్పంచ్, జూలూరు ధనలక్ష్మి బాల నారాయణ గౌడ్ దంపతులు గ్రామ పంచాయతీ వెనుకలో గల ప్రధాన బోడ్రాయి వేద పండితులు, అర్చక బృందం ఆధ్వర్యంలో వేద మంత్రోచరణాల మధ్య బొడ్రాయి పండుగ మొదటి వార్షిక పూజలను గ్రామస్తులతో పూజలు చేస్తూ ప్రారంభించారు. బొడ్రాయిల వద్ద ప్రత్యేకంగా పంచామృత అభిషేకాలు, కుంకుమార్చన విశేష పూజలు వేద బ్రాహ్మణలుచే నిర్వహించారు. బొడ్రాయి వద్ద గణపతి , లక్ష్మీ గణపతి, మృత్యుంజయ, గౌరీ మాత శీతల హోమాలను నిర్వహించారు, గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొని అభిషేకాలు నిర్వహించారు, అమ్మవార్లకు ప్రత్యేక నైవేద్యాలను సమర్పణ చేశారు. బొడ్రాయి



మహోత్సవం సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొన్నది.అనంతరం తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా భక్తులు బొడ్రాయికి నీళ్లు పోసి పూజా కార్యక్రమాలలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచి జూలూరు ధనలక్ష్మి బాలనారాయాణ గౌడ్ మాట్లాడుతూ గ్రామ ప్రజలకు సంరక్షించే పొలిమేర దేవతలను పూజించుకోవడం శుభమని, గ్రామ నిర్మాణంలో పవిత్రంగా భావించే ఆది దేవుడి ప్రతిరూపం నాభిశీల బొడ్రాయి అని అన్నారు.రేపు ఉదయం నుండి సాయంత్రం మహిళలు బోనాలతో ఊరేగింపుగా బొడ్రాయి వద్ద బోనాలు సమర్పించనున్నారు. తదనంతరం ప్రదక్షిణలు చేసి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జూలూరు అశోక్ గౌడ్, జూలూరు అంజయ్య, జూలూరు శ్రీను, పల్స కొండయ్య, పప్పు వెంకటేష్, గ్రామ ప్రజలు, యువకులు, మహిళలు, సీనియర్ సిటిజెన్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజీవ్‌గాంధీ వర్ధంతి



**జయభేరి, మేడ్చల్ :**

దేశంలో సాంకేతిక విప్లవానికి నాంది పలికింది రాజీవ్ గాంధీ అని మేడ్చల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోమారం రమణారెడ్డి అన్నారు. మంగళవారం స్వర్గీయ మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని మేడ్చల్ పట్టణంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోమారం రమణారెడ్డి మాట్లాడుతూ నేడు ప్రపంచ దేశాలతో సమానంగా అభివృద్ధి చెందుతున్న దేశాల సరసన భారత దేశాన్ని నిలిపిన ఘనత ఆయనదేనని గుర్తుచేశారు. దేశంలో బీదరికాన్ని పారద్రోలి సమసమాజ స్థాపనకు ఆయన చేసిన కృషి ఎప్పటికి మరవలేమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోమారం రమణారెడ్డి, మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి, మేడ్చల్ మున్సిపల్ కౌన్సిలర్లు నడికొప్పు నాగరాజు ముదిరాజ్ (చాపరాజు), కౌడే మహేష్ కురుమ, మేడ్చల్ అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఉదండపురం సత్యనారాయణ, నాయకులు లవంగు రాకేష్ వంజరి, గుండ శ్రీధర్ కురుమ, కాంగ్రెస్ పార్టీ నాయకులు రామన్నగారి సంతోష్ గౌడ్, సుదర్శన్ రెడ్డి, శ్యాంరావు, వరదా రెడ్డి, రంజిత్, వరుణ్, విజయేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మేడ్చల్ పోలీస్ స్టేషన్ వద్ద ప్లాట్ల భాదితుల ఆందోళన



**జయభేరి, మేడ్చల్ :**

మేడ్చల్ పోలీస్ స్టేషన్ వద్ద మంగళవారం రూ. లక్షలు వెచ్చించి కొనుగోలు చేసిన స్థలానికి ప్రస్తుతం దారి లేకుండా చేసి అక్రమంగా ప్రహారీ గోడ ఏర్పాటు చేసి తమను ఇబ్బందులకు గురిచేస్తున్న స్థల యాజమానిపై చర్యలు తీసుకోని తమకు దారి చూపాలంటూ పలువురు ప్లాట్లు కొనుగోలుదారులు మేడ్చల్ పోలీస్ స్టేషన్ వద్ద ఆందోళన చేశారు. వివరాల్లోకి వెళితే మేడ్చల్ పట్టణంలోని గౌడవెల్లి రోడ్డులో సర్వే నెంబర్ 1000, 1001, 1015లలో గల 6 ఎకరాల విస్తీర్ణంలో గత ఆరేళ్ల క్రితం వెంచర్ చేసి 118 ప్లాట్లు చేయగా తాము అందులో కోనుగోలు చేశామని అప్పట్లో వెంచర్ నిర్వాహకులు అయిన ఏర్పుల హరిప్రసాద్ కుటుంబం తమ స్థలానికి దారి చూపి ఓ కంపెనీతో ఎంఓయూ చేసుకుని ప్లాట్లుగా మార్చడంతో తాము రూ. లక్షలు వెచ్చించి ప్లాట్లు కోనుగోలు చేశామని ప్లాట్ల కోనుగోలు సమయంలో దారి చూపిన సదరు డెవలపర్స్, భూ యజమానులు ప్రస్తుతం ఆ స్థలానికి దారి లేదంటూ ప్రహారీ గోడను అడ్డుగా పెట్టారని తెలిపారు. హరిగోపాల్ అనే వ్యక్తి గతంలో ఓ సంస్థ ద్వారా తమకు ప్లాట్లు విక్రయించి ఇప్పుడు అదే స్థలానికి దారి లేదంటూ అడ్డు గోడ పెట్టడం ఏంటని ప్రశ్నించారు. ఈ విషయంపై బాధితులమైన 118 మంది మేడ్చల్ పోలీసులను గతంలో ఆశ్రయించి ఫిర్యాదు చేయగా వారు కేసు నమోదు చేశారని తెలిపారు. సదరు హరిప్రసాద్ ఒక్కో ప్లాట్ యజమాని రూ.2 లక్షలు ఇవ్వాలని తమను డిమాండ్ చేస్తున్నారని, కాదని చెబితే ఆ స్థలంలోని తమను వెళ్లనివ్వడం లేదని, దీంతో తమకు ప్రాణహానీ కలుగుతుందని భాదితులు మేడ్చల్ పోలీస్ స్టేషన్ వద్ద ఆందోళన నిర్వహించి పోలీసులను ఆశ్రయించారు. అధిక డబ్బుల ఆశతోనే తమను స్థలంలోని వెళ్లనివ్వకుండా అడుకుంటున్న హరిప్రసాద్ కుటుంబంపై చర్యలు తీసుకోవాలని కోరారు.



## కనిలాల్ చిత్రపటానికి నివాళులు అర్పించిన మాజీ మంత్రి కేటీఆర్

జయభేరి, దేవరకొండ :

దేవరకొండ లో రవీంద్ర కుమార్ తండ్రి కనిలాల్ చిత్రపటానికి నివాళులు అర్పించిన మాజీ మంత్రి కేటీఆర్. ఇటీవల కనికాల్ మృతి చెందడంతో మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్, కుటుంబ సభ్యులను పరామర్శించిన బిఆర్ఎస్ నేత కేటీఆర్ తో పాటు మాజీ మంత్రులు జగదీష్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్ రెడ్డి, గువ్వల బాలరాజు, గాదరి కిషోర్, శేఖర్ రెడ్డి, జడ్పీ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి, కంచర్ల కృష్ణా రెడ్డి, గొంగిడి మహేందర్ రెడ్డి, బాలరాజు యాదవ్, R.S. ప్రవీణ్ కుమార్, BRS నాయకులు తదితరులు రవీంద్ర కుమార్ ను పరామర్శించారు.



## మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కు జర్నలిస్టుల పరామర్శ



జయభేరి, దేవరకొండ :

దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ తండ్రి కనిలాల్ దశదినకర్మ సందర్భంగా కనిలాల్ చిత్రపటానికి TUWJH143 జర్నలిస్ట్ యూనియన్ దేవరకొండ డివిజన్ నాయకులు నివాళులు అర్పించారు. మంగళవారం దేవరకొండ పట్టణంలోని సాయిరమ్య ఫంక్షన్ హాల్ లో కనిలాల్ దశదినకర్మ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కనిలాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కనిలాల్ ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుని ప్రార్థించారు. నివాళులు అర్పించిన వారిలో TUWJH143 జర్నలిస్ట్ యూనియన్ దేవరకొండ డివిజన్ అధ్యక్షులు కొమ్మినేని ఆంజనేయులుయాదవ్, కోశాధికారి సముద్రాల వేణు, ఉపాధ్యక్షులు బొమ్మ వెంకటరమణ, దర్శనం విష్ణు, వంగాల రమేష్ చారి, మణికంఠచారి, ముదిగొండ రాందాస్, సాంస్కృతిక కార్యదర్శి ముషిని అంజన్, పగిడిమర్రి యాదగిరి తదితరులు ఉన్నారు.

## ఎల్ఐసి బ్రాంచ్ మేనేజర్ ను సన్మానించిన ఇమ్మడి భద్రయ్య



జయభేరి, దేవరకొండ :

మారుమూల గ్రామమైన చందంపేట మండలం తేల్దావర్ పల్లి గ్రామానికి చెందిన రాము చౌహాన్ దేవరకొండ ఎల్ఐసి బ్రాంచ్ మేనేజర్ గా పదోన్నతిపై వచ్చిన శుభ సందర్భంగా పట్టణానికి చెందిన సీనియర్ ఎల్ఐసి ఏజెంట్, జెడ్ ఎం క్లబ్ మెంబెర్ ఇమ్మడి భద్రయ్య అభినందనలు తెలిపి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఇమ్మడి భద్రయ్య మాట్లాడుతూ విధినిర్వహణ లో అంకితభావంతో పనిచేసి, అందరి మన్ననలు పొంది,క్రమశిక్షణతో సమర్థవంతంగా తమ విధులు నిర్వహించి పితాపురం బ్రాంచ్ నుండి దేవరకొండ ఎల్ఐసి సీనియర్ బ్రాంచ్ మేనేజర్గా పదోన్నతి పై రావడం సంతోషకరమని. ముందు ముందు మరెన్నో ఉన్నంత పదోన్నతులు అధిరోహించాలని కోరారు.

## పరమేశ్వర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ఈరద్ ఖాన్(ఉప్పల్ ఖాన్)



జయభేరి, ఉప్పల్, మే 21 :

ఉప్పల్ నియోజకవర్గం లో పార్లమెంట్ ఎన్నికల అనంతరం ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన ఉప్పల్ మైనార్టీ యువ నాయకుడు ఈర్షద్ ఖాన్ (ఉప్పల్ ఖాన్) వారి మిత్రులతో కలసి పువ్వుల బొకేను అందజేసి నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమంల పై చర్చించడం జరిగింది.

# ఇది దేశంలోనే అతిపెద్దది

- BFIL సంవత్సరానికి 72K టన్నుల భారీ ఫోర్జింగ్ ఉత్పత్తులను ఉత్పత్తి చేయగల మూడు ఫోర్జింగ్ లైన్‌లను కొనుగోలు




జయభేరి, హైదరాబాద్, మే 21 :

బాలు ఫోర్జ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (BFIL), క్రాంక్ షాఫ్ట్‌లు & ఫోర్జింగ్ విడిభాగాల తయారీలో నిమగ్నమై ఉన్న ఒక ప్రముఖ ప్రెసిషన్ ఇంజినీరింగ్ కంపెనీ, 72,00 టన్నుల ఉత్పత్తి చేయగల హ్యామర్స్ & ప్రెస్‌ల కలయికలో మూడు ఫోర్జింగ్ లైన్‌లను కొనుగోలు చేసినట్లు ప్రకటించింది. హైదరాబాద్‌లో మంగళవారం విడుదల చేసిన ప్రెస్ నోట్‌లో కంపెనీ ఈ విషయాన్ని వెల్లడిస్తూ, కొత్తగా కొనుగోలు చేసిన ఈ ఫోర్జింగ్ లైన్లు కర్ణాటకలోని బెలగావిలో రాబోయే తయారీ క్యాంపస్‌లో జరుగుతున్న ప్రెసిషన్ ఇంజినీరింగ్ విస్తరణతో సజావుగా కలిసిపోతాయని, తద్వారా BFIL ఇంటిగ్రేటెడ్ వన్‌స్టాప్ సొల్యూషన్ ప్రొవైడర్‌గా మారుతుందని పేర్కొంది. క్లిష్టమైన పరిశ్రమలు రైల్వేలు, రక్షణ, చమురు & గ్యాస్, మైనింగ్, ఏరోస్పేస్, రక్షణ, అల్యూమినియం & ప్రపంచవ్యాప్తంగా ఇతర ముఖ్యమైన ఖచ్చితత్వ పరిశ్రమలు కోసం అధునాతన మ్యాచింగ్ పరిష్కారాలు. కొత్త ఫోర్జింగ్ యూనిట్ మెర్సిడెస్ బెంజ్ యొక్క ఇటీవల కొనుగోలు చేసిన ప్రెసిషన్ మ్యాచింగ్ యూనిట్‌తో సజావుగా అనుసంధానించబడుతుంది. ఇది మా ఉత్పత్తి ఇంజినీరింగ్‌ను మరింత బలోపేతం చేస్తుంది & క్రిటికల్ ఇంజనీరింగ్ & సేఫ్టీ కాంపోనెంట్స్ పరిశ్రమలో పనిచేస్తున్న గ్లోబల్ మేజర్‌లకు మా ఖచ్చితమైన ఉత్పత్తి ఆఫర్‌లను ఒకే పైకప్పు క్రింద ఎండ్‌టుఎండ్ సొల్యూషన్‌లతో పెంచుతుంది. ఈ ఫోర్జింగ్ యూనిట్‌లో 16టన్నుల క్లోజ్డ్‌డై ఫోర్జింగ్ సుత్తి ఉంది, ఇది దేశంలోనే అతిపెద్దది. 800900 కిలోల వరకు ఫోర్జింగ్‌లను ఉత్పత్తి చేయగల సామర్థ్యాన్ని కలిగి ఉంది. ఈ సామర్థ్యం 10టన్నుల క్లోజ్డ్‌డై ఫోర్జింగ్ హామర్ లైన్ మరియు 8,000టన్నుల సామర్థ్యం గల మెకానికల్ ఫోర్జింగ్ ప్రెస్‌తో మరింత మెరుగుపరచబడుతుంది. ఈ సౌకర్యాలతో, ఇది ఇంజనీరింగ్ క్లిష్టమైన పరిశ్రమలలో ఆయిల్ అండ్ గ్యాస్, ఏరోస్పేస్, డిఫెన్స్, రైల్వేస్, మైనింగ్, అల్యూమినియం. ఆటో పార్ట్ మాన్యుఫ్యాక్చరింగ్, అనేక ఇతర క్లిష్టమైన పరిశ్రమలు మా ఉనికిని ముందుకు తీసుకువెళుతోంది. ఈ సముపార్జన మా క్లిష్టమైన ఇంజనీరింగ్ ఉత్పత్తుల పోర్ట్‌ఫోలియోను బలపరుస్తుంది, విస్తరిస్తుంది. అల్లాయ్ మిక్సింగ్ & మెటల్ కాంబినేషన్‌లలో R&D సామర్థ్యాలను మెరుగుపరుస్తుంది BFIL ఆ పత్రికా ప్రకటనలో తెలిపింది. ఇది అల్యూమినియం నుండి టైటానియం వరకు వివిధ మిశ్రమాల నుండి ఉత్పత్తులను రూపొందించడంలో మాకు ప్రత్యేకమైన బలాన్ని అందిస్తుంది, ఇది BIFL తన ఉత్పత్తిని క్రిటికల్ ఇంజనీరింగ్ ఉత్పత్తుల కోసం ప్రధాన వృద్ధి పరిశ్రమలకు విస్తరించడానికి, ఉత్తర అమెరికా, యూరప్, ఆసియా, మధ్యప్రాచ్య ప్రాంతాలు.అంతటా మేము అందించే OEM మార్కెట్‌ను మరింతగా స్వాధీనం చేసుకోవడానికి వీలు కల్పిస్తుంది.

# ఎమ్మెల్సీ అభ్యర్థి డా. ఈడా శేషగిరిరావు గౌడ్ ను గెలిపించుకోవాలి

**యువత భవిష్యత్తు బాగుంటేనే దేశ భవిష్యత్తు బాగుంటుందని గాఢంగా విశ్వసించే సుప్రీం కోర్టు న్యాయవాది డా. ఈడా శేషగిరిరావు గౌడ్ 27 మే 2024లో జరుగనున్న వరంగల్ ఖమ్మంనల్లగొండ జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం నుంచి ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్నారు. విద్యావంతులు, నిరుద్యోగులు, ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలపట్ల న్యాయవాదిగా, రాజ్యాంగ న్యాయశాస్త్ర నిపుణులుగా వారికి అపారమైన విషయ పరిజ్ఞానం ఉన్నది. ఆయా సమస్యలకు తగిన పరిష్కారాన్ని చట్టబద్ధంగా తీర్చాలన్న సంకల్పంతోనే వారు ఈ ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు.**



జయభేరి, హైదరాబాద్ :

ఏడు దశాబ్దాల చరిత్ర కలిగిన భారత ప్రజాస్వామ్య వ్యవస్థలో అధికారం కొన్ని ప్రధాన పార్టీల కేరాఫ్ అడ్రస్‌గా మారిపోయింది. ఆ కొన్ని పార్టీలు అగ్రవర్ణాల ధనవంతుల ఆధీనంలో ఉంచుకొని బహుళ సంఖ్యాకులైన బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు, పేద అగ్రకులాల వారికి ప్రాధాన్యత కల్పించకుండా వారిని అధికారానికి దూరంగా పెడుతూ వంచిస్తున్నారు. రాజకీయం అంటేనే డబ్బుతో కూడిన వ్యవహారమనే ధోరణికి ప్రజల ఆలోచనా విధానాన్ని మార్చి, తమకు అనుకూలంగా వ్యవస్థను మలచుకున్నారు. వారి గుత్తాధిపత్యానికి వ్యతిరేకంగా, బహుళ సంఖ్యాకులందరికి అధికారంలో భాగస్వామ్యం కల్పించాలనే సంకల్పంతో డా. ఈడా శేషగిరిరావు గౌడ్ 'ఆదార్ పార్టీ (అలయన్స్ ఆఫ్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ పార్టీ)ని స్థాపించారు.

కాన్స్టిట్యూషనల్ న్యాయశాస్త్రంలో పి.హెచ్.డి. చేసిన డా. ఈడా శేషగిరి రావు గౌడ్ ప్రస్తుతం సుప్రీం కోర్టు న్యాయవాదిగా కొనసాగుతున్నారు. డా. బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా, ప్రజాస్వామ్యానికి ప్రాణమైన ఎన్నికల వ్యవస్థలో డబ్బు ప్రమేయం లేకుండా ఎన్నికలు నిర్వహించబడాలనేది వారి ఆశయం. 2004 నుండి 2009 వరకు నాటి ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో ప్రభుత్వ ప్లీడరుగా పనిచేసిన వీరు, హైకోర్టు బార్ అసోసియేషన్ కు ప్రధాన కార్యదర్శిగా రెండుసార్లు సేవలందించారు. ఈ.ఎస్.ఆర్. ఎన్జీవో పేరిట స్వచ్ఛంద సంస్థను నడుపుతూ పేదలకు ఎన్నోవైద్య, నేత్ర చికిత్సా శిబిరాలు ఏర్పాటుచేసి చికిత్స చేయించారు. యువతను క్రీడల్లో ప్రోత్సహించాలనే ఉద్దేశంతో పలు క్రీడా టోర్నమెంట్లు వారి స్వచ్ఛంద సంస్థనుండి నిర్వహించారు.

యువతకు రాజకీయాలపట్ల ఆసక్తి, అవగాహన పెంపొందించాలని, ప్రధాన పార్టీల్లోని కుటుంబ పాలనను అంతమొందించాలనే సంకల్పంతో సదరన్ పొలిటికల్ అకాడమీని స్థాపించారు. అకాడమీ ద్వారా గత 3 సంవత్సరాలుగా రాజ్యంగం, ఎన్నికల వ్యవస్థ, పరిపాలనా విషయాలు, నాయకత్వ లక్షణాలు తదితర అంశాలపై పలు వర్క్ షాప్స్, సెమినార్స్, శిక్షణా తరగతులను విశ్వవిద్యాలయాల్లోనూ, ఇతర వేదికల్లోను నిర్వహించారు.

ఇందులో అవగాహన, శిక్షణ పొందిన యువతను ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో, బీసీ తదితర వర్గాల వారికి కూడా అధికారంలో భాగస్వామ్యాన్ని కల్పించాలని 'ఆధార్ పార్టీ'ని స్థాపించి, 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో జనాభా దామాషా ప్రకారం యువతకు, అందులో మహిళలకు 33 శాతం సీట్లను కేటాయిస్తూ ఎన్నికల్లో పోటి చేయించారు. 27.5.2024న జరిగే వరంగల్ ఖమ్మంనల్లగొండ పట్టభద్రుల నియోజకవర్గం (ఎమ్మెల్సీ) ఉప ఎన్నికల బ్యాలెట్ పేపర్ లో డా. ఈడా శేషగిరిరావు గౌడ్ గారి సీరియల్ నెం.12 పై వారికి మొదటి ప్రాధాన్యతా ఓటును వేసి గెలిపించుకోవాల్సిన బాధ్యత విజ్ఞత, ముందుచూపు కలిగిన విద్యావంతులైన వరంగల్, ఖమ్మం, నల్లగొండ ఓటర్లకు ఉంది. కావున విద్యావంతులు, న్యాయశాస్త్రం, రాజ్యాంగంపట్ల అపారమైన పరిజ్ఞానం కలిగి సమస్యలపై సరైన వాణిని వినిపించి, పరిష్కారాన్ని చూపే డా. ఈడా శేషగిరి రావుగౌడ్ గారికి మొదటి ప్రాధాన్యతా ఓటు వేసి గెలిపించుకోవాలి.



ఎమ్. రఘునాథ్ గౌడ్
కోశాధికారి, సదరన్ పొలిటికల్ అకాడమీ


# ఘనంగా బీరప్ప కళ్యాణమహోత్సవం

- కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ

జయభేరి, మేడ్చల్ :



మేడ్చల్ జిల్లా కేంద్రంలోని మేడ్చల్ పట్టణంలోని శ్రీ బీరప్ప కామరాతి దేవి ఆలయంలో స్వామివారి జాతర మహోత్సవాలు ఘనంగా సాగుతున్నాయి.మేడ్చల్ పట్టణ కురుమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఉత్సవాల్లో భాగంగా సోమవారం బీరప్ప కామరాతి దేవి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఒగ్గు పూజారులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. బీరప్ప స్వామి కామరాతి దేవతల కళ్యాణ వేడుకల్లో మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జ్ తోటకూర వజ్రేశ్ (జంగయ్య) యాదవ్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు కూన శ్రీశైలం గౌడ్, మేడ్చల్ నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ ఇన్ చార్జ్ ఏనుగు సుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు. కురుమ సంఘం నాయకులు వారిని సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. వేడుకల్లో వైస్ చైర్మన్ చీర్ల రమేష్ కురుమ, కౌన్సిలర్లు నడికొప్పు నాగరాజు (చాపరాజు)ముదిరాజ్, కౌడే మహేష్ కురుమ, పెంజర్ల స్వామి యాదవ్, బత్తుల శివకుమార్ యాదవ్, ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి, రామన్నగారి మణికంఠ గౌడ్, బత్తుల ప్రియాంక మధుకర్ యాదవ్, పాలకుర్తి రాఘవేందర్ గౌడ్, సాటే నరేందర్ వంజరి, పానుగంటి రవీందర్, కో ఆప్షన్ సభ్యులు ఆకిటి నవీన్ రెడ్డి, కురుమ సంఘం సభ్యులు కౌడే భిక్షపతి కురుమ, గౌర్ల ఎర్ర బీరప్ప కురుమ, కౌడే సత్తయ్య కురుమ, మైల మల్లేష్‌కురుమ, ఒగ్గు శంకర్ కురుమ, కౌడే నరేందర్ కురుమ, గౌర్ల మల్లేష్ కురుమ, మైల మహేందర్ కురుమ, వడ్డేపల్లి నర్సింహ్మా కురుమ, మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి, మేడ్చల్ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చెర్వుకొమ్ము శేఖర్ గౌడ్, మేడ్చల్ మున్సిపాలిటీ బిజెపి పార్టీ అధ్యక్షులు కొండం ఆంజనేయులు ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ,బీ ఆర్ ఎస్ పార్టీ, బిజెపి పార్టీ అన్ని రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, పుర ప్రముఖులు, నాయకులు, మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.







## సురేశ్ ప్రొడక్షన్స్‌కి షష్టిపూర్తి

ప్రతిష్ఠాత్మక సురేశ్ ప్రొడక్షన్స్ సంస్థ మంగళవారంతో 60ఏళ్ల అద్భుత ప్రయాణాన్ని పూర్తి చేసుకుంది. సరిగ్గా అరవైఏళ్ల క్రితం, అంటే.. 1964 మే 21న సురేశ్ ప్రొడక్షన్స్ తొలి చిత్రం 'రాముడుభీముడు' విడుదలైంది. మహానటుడు నందమూరి తారకరామారావు తొలిసారి ద్విపాత్రాభినయం చేసిన ఈ చిత్రం అప్పట్లో భారీ విజయాన్ని అందుకుంది. అంతేకాక, ఎన్నోభాషల్లో ఈ కథ పునర్నిర్మించబడింది. ఆ విధంగా తొలి సినిమాతోనే నిర్మాతగా సంచలనాన్ని నమోదు చేశారు డి.రామానాయుడు. సురేశ్ ప్రొడక్షన్స్ 60 ఏళ్ల సుదీర్ఘ సినీ ప్రస్థానంలో శతాధిక చిత్రాలను నిర్మించడంతోపాటు, అన్ని భారతీయ భాషల్లో సినిమాలు నిర్మించి అరుదైన ఘనతను సాధించడం విశేషం. ఆ సంస్థ నుంచి వచ్చిన ఎన్నో చిత్రాలు క్లాసికల్ హిట్‌స్‌గా, మోడరన్ మాస్టర్ పీస్‌లు మిగిలిపోయాయ్. 60ఏళ్ల ఈ ప్రయాణంలో తమతో భాగమైన నటీనటులకు, సాంకేతిక నిపుణులకు, ప్రేక్షకులకు, అభిమానులకు, ప్రతి ఒక్కరికీ ప్రస్తుత సురేశ్‌ప్రొడక్షన్స్ అధినేతలైన సురేశ్‌బాబు, వెంకటేష్ కృతజ్ఞతలు తెలిపారు. డా.డి.రామానాయుడుగారి వారసత్వాన్ని, ఆయన కుటుంబసభ్యులుగా తాము దిగ్విజయంగా కొనసాగిస్తామని ఈ సందర్భంగా వారు తెలిపారు.



## నెటిజన్స్‌పై సింగర్ చిన్మయి ఫైర్.. అసలు కారణం ఏంటంటే..?

తమిళనాడు చెన్నైలో ఓ ఏడు నెలల చిన్నారి ప్రమాదవశాత్తు అపార్ట్‌మెంట్ నాలుగో అంతస్తు నుంచి కిందకుపడిపోతున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. అయితే, చిన్నారి మరో అంతస్తు వరకు వచ్చి ఆగిపోయింది. ఇద్దరు వ్యక్తులు చాకచక్యంగా వ్యవహరించి కాపాడారు. ఈ వీడియోను చూసిన నెటిజన్లు చిన్నారి తల్లిది తప్పని కామెంట్ చేశారు. ఇష్టం వచ్చినట్లుగా ట్రోలింగ్ చేస్తూ వచ్చారు. తెలిసిన వారు, ఇరుగుపొరు వారి సూటిపోటి మాటలతో మనస్తాపం చెందిన చిన్నారి తల్లి ఆదివారం ఆత్మహత్యకు పాల్పడింది. అయితే, ఘటనపై ప్రముఖ గాయని చిన్మయి ఇన్‌స్టా వేదికగా స్పందిస్తూ ఓ ఎమోషనల్ పోస్ట్ పెట్టింది. ట్రోలింగ్ కారణంగా ఓ చిన్నారి తల్లి బలవంతంగా ప్రాణాలు తీసుకుందని.. ఇప్పుడు మీకు సంతోషం కదా? అంటూ తీవ్రంగా స్పందించింది. అత్యాచారం చేసే వాళ్లపై ఇంత ఎందుకు స్పందించరంటూ నిలదీసింది. టికెట్లు కొనుగోలు చేసి మరీ హత్య, అత్యాచారం చేసే వారి పర్ఫామెన్స్ చూస్తారు.. ఎవరైతే ఆమెను ట్రోల్ చేశారో వారంతా వచ్చి ఆ చిన్నారిని చూసుకోండి అంటూ ఆగ్రహం వ్యక్తం చేసింది.

## అతను చేసిన పనికి షాకయ్యాను

అభిమానం హద్దులు దాటితే పిచ్చిగా పరిణమిల్లుతుంది. ఇలాంటి వారివల్ల సెలబ్రిటీలకు ఇబ్బందులు తలెత్తడం రివాజే. హీరోల కాళ్లమీద పడిపోవడం, హీరోయిన్లను తాకడానికి ప్రయత్నించడం.. ఇలాంటి దుశ్చర్యల వల్ల ఇబ్బందుల పాలైన నటీనటులు ఎందరో. బాలయ్య లాంటి సీనియర్ హీరోలు సహనం కోల్పోయి చేయి చేసుకునేది కూడా అందుకే. ఇటీవలే నటి కాజల్ అగర్వాల్‌కి కూడా ఇలాంటి చేదు అనుభవమే ఓ అభిమాని వల్ల ఎదురైందట. ఆ విషయాన్ని తన 'సత్యభామ' సినిమా ప్రమోషన్‌లో భాగంగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో స్వయంగా కాజలే వెల్లడించింది. 'కొన్నాళ్ల క్రితం ఓ సినిమా షూటింగ్‌లో పాల్గొన్నా. తొలి రోజు చిత్రీకరణ పూర్తయింది. నేను నా కేరవాన్‌లోకి వెళ్లిపోయాను. ఇంతలో ఆ సినిమా అసిస్టెంట్ డైరెక్టర్.. అనుమతి లేకుండా నా కేరవాన్‌లోకి వచ్చి తన చొక్కా విప్పేశాడు. నేను షాక్. విషయం ఏంటంటే.. తన గుండెలపై నా పేరును పచ్చబొట్టు వేయించుకున్నాడు తను. దాన్ని చూపించే ప్రయత్నం అదంతా. ఈ హఠాత్ పరిణామానికి భయపడిపోయాను. నాపై అభిమానాన్ని పచ్చబొట్టు రూపంలో ప్రదర్శించడం ఆనందమే. కానీ.. నా ప్రైవేటు ప్లేస్‌లోకి వచ్చి అలా ప్రయత్నించడం మాత్రం కరెక్ట్ కాదు కదా.. అదే సున్నితంగా చెప్పి హెచ్చరించాను. ఏదేమైనా అభిమానానికి కూడా హద్దులుండాలి.' అంటూ చెప్పుకొచ్చింది అందాల చందమామ కాజల్ అగర్వాల్.





## యువత మెచ్చేలా..

శాంతిచంద్ర, దీపికాసింగ్, సిమ్రితీ బతీజా, నిక్కిషారంగ్ వాలా ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'దర్టీఫెలో'. అదారి మూర్తిసాయి దర్శకుడు. రాజ్ ఇండియా ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై జి.శాంతిబాబు నిర్మిస్తున్నారు. ఈ నెల 24న విడుదలకానుంది. సోమవారం ప్రీరిలీజ్ వేడుకను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దర్శకుల సంఘం అధ్యక్షుడు వీరశంకర్, సంపూర్ణేష్‌బాబు అతిథులుగా హాజరయ్యారు. మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ కథాంశమిదని, యువత మెచ్చే అన్ని అంశాలుంటాయని దర్శకుడు తెలిపారు. ఈ సినిమాలో ఫ్యామిలీ డ్రామా, ఎమోషన్, యాక్షన్ అన్ని ఎలిమెంట్స్ ఉంటాయని, టెక్నికల్‌గా కూడా ఉన్నత ప్రమాణాలతో తెరకెక్కించామని హీరో శాంతిచంద్ర అన్నారు. ఈ కార్యక్రమంలో చిత్ర యూనిట్ సభ్యులందరూ పాల్గొన్నారు.



## ఆ కథపై అమితాసక్తి

ఒక్కసారి కథ నచ్చాక, ఇక సినిమా బాధ్యతంతా దర్శకుడిపై వేసేసి.. ప్రశాంతంగా షూటింగ్ కానిచ్చేస్తుంటారు రామ్‌చరణ్. కానీ దర్శకుడు బుచ్చిబాబు సాన సినిమా విషయంలో మాత్రం రామ్‌చరణ్ పూర్తిగా ఇన్వాల్వ్ అవుతున్నట్టు విశ్వసనీయ సమాచారం. ప్రస్తుతం 'గేమ్‌చేంజర్' షూటింగ్‌లో బిజీగా ఉన్న చరణ్.. విరామం దొరికితే చాలు, బుచ్చిబాబు సినిమా కథా చర్చల్లో భాగమవుతున్నారట. ఆ కథ బాగా నచ్చడం వల్లే చరణ్ అంత అమితాసక్తి చూపిస్తున్నారని యూనిట్ వర్గాలు చెబుతున్నాయి. పేపర్ వర్క్ విషయంలో పూర్తిగా ఇన్వాల్వ్ అవ్వడంతోపాటు పాత్రను అర్థం చేసుకునే పనిలో ఉన్నారట చరణ్. బుచ్చిబాబు కూడా చరణ్‌కి పూర్తిగా సహకరిస్తున్నారట. క్రీడా నేపథ్యంతో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో జాన్వీ కపూర్ కథానాయికగా నటిస్తున్న విషయం తెలిసిందే. కన్నడ సూపర్‌స్టార్ శివరాజ్‌కుమార్ ఇందులో కీలక పాత్ర పోషిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ సమర్పణలో సుకుమార్ రైటింగ్స్‌తో కలిసి వృద్ధి సినిమాస్ పతాకంపై వెంకటసతీశ్ కిలారు నిర్మిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: ఏఆర్ రెహ్మాన్.

Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com